Regd. No. M. Nb. 68

12 పేజీలు 75 పైసలు

16-7-1982 శుక్రవారం

Grams : XEROX

జెరాక్స్ (ఫోటోస్టెట్)

ఫోటో ప్రింటింగ్ సర్వీస్

దస్తావేజులు, మార్కుల జాబితాలు ప్రాంసరీనోట్లు, లై సెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

Rtn. డి. సి. హరిబాబు,

రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు

Phone : 3649

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 28

Phone : 5189

BEST

MOTORS & PUMPSETS

for

Domestic & Agriculture

buy "SUGUNA"

BRAND

at

M/s Murthy

Engineering Company

16/592/1, Subedarpet Rd.,

NELLORE-524 001.

# 'తెలుగుదేశం' కేంద్రంగా ప్రతిపక్షాలొకటవుతాయా?

★ ★ మా హైదరాబాదు విలేఖరి ★ ★

అసెంబ్లీ ఎన్నికలు కనుచూపుమేరలో కనుపించడంతో రాష్ట్రంలో రాజకీయ శక్తుల పునరేకీకరణ ఆలోచనలు సాగుతున్నాయి. ఇటువంటి ఆలోచనలకు తెలుగుదేశం పార్టీ కేంద్రబిందువుగా వుండడం విశేషం.

రాష్ట్రంలో కాంగ్రెసు (ఐ) అజేయమైన శక్తిగావుంది. జనతాపార్టీ విచ్ఛిన్నంతో కాంగ్రెసు (ఐ) గుత్తాధిపత్యం మరింత బలపడింది. చెల్లాచెదరైన పెక్కు మంది లెజిస్లేటర్లు తిరిగి కాంగ్రెస్ ఐ గూటికి చేరుకున్నారు. అందువల్లనే 1978 లో 175 మందితో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఐ పార్టీబలం 255 కి పెరిగిపోయింది.

కాంగ్రెస్ ఐ పట్ల ఇటీవలికాలంలో మోజు తగ్గిపోయిందన్న అభిప్రాయం ఒకటి ప్రబలింది. నిజంగానే కాంగ్రెస్ ఐ పై మోజు సన్నగిల్లిందేఅనుకున్నా, ఆపార్టీని ఎన్నికలలో సవాలు చేయగలిగిన పత్రా ప్రతిపక్షాలకులేదు ప్రతిపక్షాలలో కొన్ని పార్టీలు జవసత్వాలు ఉడిగిపోయినస్థితిలో వున్నాయి

ఈ స్థితిలో తెలుగుదేశపు రాజకీయాకాశంలో ఎన్. టి. ఆర్. తార ఆవిర్భవించింది. రామారావు అంటే ఇష్టమున్నా కష్టమున్నా, రాష్ట్ర రాజకీయాలపై ఆయన ప్రభావాన్ని కాదని ఆయన

-కొరవ 7 వ పేజీలో

# గునుపాటి మూడవ ఛాన్సుకొట్టేశాడు!

గాపవరంనుండి కౌన్సిల్‌కు 27 తేది జరగబోయే ఎన్నికలో ఒకస్థానానికి శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి ఇం. కాం అభ్యర్థిగా నిర్ణయింపబడ్డారు.

అదృష్టజాతకులకు అన్నివిషయాల్లో కాలంకలిసివస్తుంది. గునుపాటి గతంలో రెండుపార్లు కౌన్సిల్‌కు ఎన్నికైనాడు; ఒకసారి స్థానికసంస్థల నియోజకవర్గం నుండి, రెండవసారి వెంగళరావుగారి హయాంలో గాపవరంనుండి ఎన్నికైనాడు. అంటే కౌన్సిల్‌లో పుష్కరకాలాన్ని పూర్తిచేశాడన్నమాట. ఇప్పుడు మూడవఛాన్సు కొట్టేశాడు; మరొక ఆరేళ్ళు నిరాఘాటంగా కౌన్సిల్‌ను అలంకరిస్తాడు.



ఆనం సంజీవరెడ్డికూడా ప్రయత్నించాడు; గట్టిప్రయత్నమే చేశాడు; అని

—కొరవ 7 పేజీలో



# జైల్‌సింగ్ జయభేరి మ్రోగింది!

రాష్ట్రపతిగా శ్రీ జైల్‌సింగ్ అఖండవిజయం సాధించాడు. 15తేది సాయంకాలం వెల్లడయిన ఫలితాలలో ఆశ్చర్యార్థకమేమీలేదు; అంతా సాఫీగానే జరిగిపోయింది.

జైల్‌సింగ్‌కు 7,54,113 విలువగల ఓట్లు రాగా, ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ హెచ్.ఆర్ ఖన్నాకు 2,86,685 విలువ ఓట్లు వచ్చాయి; 4 లక్షలా 71 వేలా 428 విలువగల ఓట్ల ఆధిక్యంతో శ్రీ జైల్‌సింగ్ గెలుపొందారు. పార్లమెంటు సభ్యులలో 750 మంది ఓటువేశారు, వారిలో 528 మంది జైల్‌సింగ్‌కు ఓటువేశారు; వాటి విలువ 3,70,656. ఖన్నాకు 231 ఓట్లు వచ్చాయి: వాటివిలువ 1,4,7. 420.

ఒక్క పశ్చిమబెంగాల్, త్రిపురలో తప్ప. మిగిలిన అన్ని రాష్ట్రాలలోనూ జైల్‌సింగ్‌కే ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఖన్నా 'అంతరాత్మప్రబోధం' ఆయనకేమీ మేలుచేయక పోవడమటుంచి,

—కొరవ 7 వ పేజీలో

శ్రీ మల్లికార్జునస్వామి

కామాక్షితాయివారల

దేవస్థానం - జన్నవాడ

25-7-82 తేది ఆదివారం రోజున

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయివారలకు

చందనాలంకారము

జరుగును. భక్తమహాశయులందరు విచ్చేసి శ్రీవార్లను సేవించి తరించ ప్రార్థన.

ఉభయకర్తలు

గుండ్రా వెంకటకృష్ణారెడ్డి - రాజమ్మ

కార్యనిర్వహణాధికారి. దేవస్థానం పాలకవర్గం.

గమనిక: చందనాలంకార ప్రత్యేక దర్శనం సాయంకాలం 4 గంటలనుండి జరుగును.

None else can say with authority then we about

Bharat TV

in sales as well as in service.

We, the sole distributors, alone can undertake the Service also.

Prakash Electronics

( Near Muralikrishna Bhavan )

TRUNK ROAD — NELLORE-524 003

Dial ; 3592 PP

# చదువుల బేరం

విద్యావిపణిలో అమ్మకానికి అన్నీ సిద్ధంగా ఉన్నాయి. దేనిఖరీదెంత అన్నదేగాని, అమ్మకానికి దొరకని చదువంటూ యిప్పుడేదీలేదు. ఒకటో తరగతినుంచి- ఆ మాటకొస్తే దానికి యిప్పుడు మార్కెట్‌లో గిరాకీ- మెడికల్ కాలేజి సీటుదాకా, అన్నీ బజారులో వేలానికివున్నాయి. ఎవరికేది కావలిస్తే వారు దానిధర చెల్లించి కొనుక్కోవడమే ఆలస్యం! ఎందుకూ కొరగాని నిరుద్యోగ పట్టాలనిచ్చే బి.ఏ., బి.ఎస్సి., వగైరాలకు తప్ప- ఇవి కూడా ఎక్కడైనా అమ్ముతున్నారేమో మాకు తెలియదు- ఇప్పుడు ఏ కోర్సుకూ గిరాకీ లేకపోవడంగానీ, లాభసాటి వ్యాపారం సాగకపోవటంగానీలేదు. 'చదువుల సారమెల్ల' యెరిగేకాలం గతించింది; 'చదువుల బేరం' చేసే రోజులు వచ్చాయి. చదువుల బజారులో అన్నీ ఫిక్సెడ్ రేట్లే! మెడికల్ కాలేజి సీటుకైతే ఒక్క లకారం, ఇంజనీరింగ్‌కైతే 35 వేలు, బి. ఇడి., 8 వేలు, ఇక పాలిటెక్నిక్ వగైరా చిల్లరమల్లర కోర్సులకు వాటి స్థాయినీ, గిరాకీనిబట్టి రేట్లున్నాయి.

డొనేషన్లనే గౌరవప్రదమైన పేరు పెట్టుకున్న ఈచదువులబేరం తొలుత కర్నాటకలో మొదలై, తర్వాత మన రాష్ట్రానికి వ్యాపించింది. ఉత్తరాదిన బీహారులో కూడా ఇది ముమ్మరంగా సాగుతూందట. వృత్తివిద్యలసంగతి అటుంచండి; నాలుగంకెల్లో ముడుపు చెల్లించనిదే ఒకటో తరగతిలో కూడా సీటుదొరకని కాన్వెంట్లు లెక్కలేనన్ని ఉన్నాయి. ఇంగ్లీషుమీడియంమీద మధ్యతరగతి కుటుంబాలలో వ్యామోహం విపరీతం కావడంవల్ల, ఈ ఇంగ్లీషు కాన్వెంట్లు తామరతంపరగా పెరిగిపోతున్నాయి. కడకివి పెద్దపెట్టుబడి అవసరంలేని పరిశ్రమలుగా తయారైపోయాయి!

ఈ విద్యా వ్యాపారానికి మూలకారణం రిజర్వేషన్లనే వాదన ఒకటి తరచు వినవస్తోంది. ముఖ్యంగా మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో రిజర్వేషన్ల క్రింద ఎక్కువసీట్లు పోవడంవల్ల, డొనేషన్ చదువులు తప్పనిసరి అవుతున్నాయని వారివాదన. కాని ఇది సరైనమాటకాదు డొనేషన్ చెల్లించి సీట్లు తెచ్చుకునేవారందరూ 'రిజర్వేషన్ బాధితులు' కారు. డబ్బుతో చదువు కొనగల్గే స్తోమత, పలుకుబడి వున్న వారు వీరు. రిజర్వేషన్లవల్ల నష్టపోయేవారందరూ డొనేషన్లు చెల్లించగల్గుతున్నారనిగానీ, డొనేషన్లు చెల్లించేవారందరూ రిజర్వేషన్లవల్ల నష్టపోయేవారనిగానీ అనడానికి వీలులేదు డొనేషన్లకు రిజర్వేషన్లకు ఏమీ సంబంధంలేదు; అదొక కుంటిసాకుతప్ప మరేమీకాదు.

నిజానికి రెండిటివల్లా నష్టపోతున్నది సామాన్యుడు. అటు రిజర్వేషన్ క్రిందికిరాక, ఇటు డొనేషన్ చెల్లించలేక, ప్రతిభ వున్నవారెందరో విద్యావకాశాలు కోల్పోతున్నారు. వారే నిజమైన బాధితులు!

డొనేషన్లతో డిగ్రీలుపొందడం దొడ్డిదారిన చరించడంతప్ప మరేమీ కాదు. విద్యాలయాలను వాణిజ్య కేంద్రాలుగామార్చేసి, చదువును బజారుస్థాయికి దిగజారుస్తున్న ఈ డొనేషన్ పద్ధతికి కేంద్రప్రభుత్వం బద్ధవ్యతిరేకి అని; దీన్నిరూపుమాపడానికి త్వరలో ఒక శాసనం చేయబోతున్నామని కేంద్ర విద్యామంత్రి షీలాకౌల్ ఇటీవల రాజ్యసభలో చేసిన ప్రకటనకు ప్రతిపక్షాలేకాదు, ప్రతిపౌరుడూ హర్షిస్తాడు. మన రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కొన్నిస్థాయిల్లో డొనేషన్లను నిషేధించింది. కాని నిషేధం దారి నిషేధానిదిగా వుంది; వసూళ్లపాటికి వసూళ్ళు సజావుగా జరిగిపోతున్నాయి. రేపు కేంద్రప్రభుత్వం చేయబోయే శాసనంకూడా ఈ మాదిర్నే కంటితుడుపుగా, తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదం అన్నట్టుగా తయారైతే, ఇక ఈ దేశంలో విద్యారంగాన్ని బాగుపర్చడం బ్రహ్మతరంకూడాకాదనుకోవడంతప్ప ఎవరు చేయగల్గిందీ ఏమీవుండదు. శాసనం చేసినంతమాత్రాన సరిపోదు. దాన్ని పకడ్బందీగా అమలుచేయాలి; చదువులను అమ్మినవార్ని, కొన్నవార్ని కూడా శిక్షించాలి. అప్పుడుగాని విద్యారంగాన్ని అడ్డంపెట్టుకొని వ్యాపారం సాగించే దౌర్భాగ్యపరిస్థితి సమసిపోదు.

## జనవాణి

# ఇదేమి న్యాయం?

ఒకప్పుడు ఆచరణలోవున్న కన్యాశుల్కం కాలక్రమేణా ఎందుకు అంతరించిపోయింది? అందుకు ప్రత్యామ్నాయంగా వరకట్నాలెందుకు నేడు సమాజవ్యవస్థలో సదాచారంగా చలామణి అవుతున్నాయి? స్త్రీ పురుషుల జనాభానిష్పత్తిలో కలిగిన మార్పులవల్లనా? సమాజంమీద పురుషులపట్టు పెరగడంవల్లనా?

వరకట్నం సంప్రదాయంలోకూడా స్త్రీకి అన్యాయమే జరుగుతుంది. పెళ్లిసంతలో కొనుక్కొన్న మొగుడిమీద మహిళకు ఏహక్కులేదు; సరికదా పెత్తనం అంతా మొగుడిదే. ఇదేం న్యాయం?

హిందూమత సాంప్రదాయం స్త్రీలను అర్చకులుగా అనర్హులంటుంది; క్రైస్తవ స్త్రీకి పూజారి అయ్యేహక్కులేదు; ముస్లింమహిళ మసీదులో ప్రార్థనచేసుకోకూడదు అర్థరహితమైన, అహేతుకమైన ఈ వివక్షత, సాంప్రదాయంపేరిట చలామణికావడం గర్హనీయం.

1955 సంవత్సరంలో రూపొందించిన హిందూచట్టంలో స్త్రీకి, మగవాళ్ళతో సమానమైన హక్కులేదు. మతగ్రంథాలు, దేశచట్టాలు, నీతిశాస్త్రాలు తయారుచేసింది పురుషులేకాబట్టి, స్త్రీకి ఈ దారుణమైన అన్యాయం జరిగింది. భారత రాజ్యాంగం 44 అధికరణ ప్రకారం, ప్రజలందరికీ ఒకేవిధమైనచట్టముండాలి. ఆచారవ్యవహారాలలో, సమాజంలో స్త్రీపురుషులకు వేర్వేరునీతులుకాకుండా ఒకేనీతి వుండాలి.

గూడూరు -పి. వి. ప్రభాకరరావు

### పాస్ పుస్తకాలెందుకు?

రైతులకు పాస్‌పుస్తకాలిచ్చారు; కాని తమ పొలానికి సంబంధించి సమగ్రమైన సమాచారం అందులో వుంటుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. బ్యాంకు పాస్ పుస్తకాలమాదిరి, తాము వాటిని వినియోగించుకోవచ్చు ననుకొన్న రైతులకు ఆడియాశే ఎదురైంది.

గ్రామాధికారులిచ్చిన పాసు పుస్తకాలలో సర్వేనంబర్లు, శిస్తువివరాలు, ఇతరత్రా సమాచారం వుంటుందని, శిస్తు కట్టాలన్నా, అప్పుసప్పులు తీసుకోవాలన్నా, అమ్మకాలు జరపాలన్నా కరణాల ప్రసక్తి లేకుండా ఈ పుస్తకాలు చూపితే చాలునని చెప్పారు. ఐతే, ఇచ్చిన పుస్తకాలలో ఆ వివరాలేమీలేవు. పుస్తకంలోని ఒక భాగంలో మాత్రమే తాసిల్దారు వగైరా సంతకాలున్నాయి. మిగిలిన పేజీలన్నీ ఖాళీవే! ఆ ఖాళీ పుస్తకాలివ్వడానికికూడా కొన్నిచోట్ల గ్రామాధికార్లు ముడుపులు గుంజారు.

రెవిన్యూమంత్రి ఒత్తిడిమీద, విధిలేక చేసినట్టుందేతప్ప, ఈ పాసుపుస్తకాలవల్ల రైతులకు ఏ ఉపయోగమూ కన్పించడం లేదు వాటిని అధికార్లే తిరిగి తీసుకోండి!

-మలిరెడ్డి జయరామరెడ్డి
గుండవోలు




• • •

మా ఇంటి దివ్యజ్యోతి
మా ఆత్మబంధువు
పేద ప్రజల జీవనజ్యోతి
ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

# కె. వి. ఆర్.

(కలవకూరు వెంకటరెడ్డిగారి)

## సప్తమ వర్ధంతి

20-7-82 తేది మంగళవారం కె. వి. ఆర్. గారి సమాధితోటలో జరుగును.

వారి పవిత్రాత్మకు
మా శ్రద్ధాంజలి
సమర్పిస్తున్నాము.

-కె. వి. ఆర్. బ్రదర్స్ అండ్ సన్స్.

# 50 ఏళ్ల నాటి నెల్లూరు న్యాయవాది ఇంగ్లీషు నవల

దాదాపు యాభయ్యేళ్ళకిందట ఒకానొక నెల్లూరు న్యాయవాది ఇంగ్లీషులో నవలరాసి ప్రచురించాడంటే, ఆశ్చర్యమే మరి! నవలలు రాయడమే అరుదైన రోజులవి. అందులోనూ ఇంగ్లీషులో రాసిన తెలుగువాళ్ళను వేళ్ళమీద లెక్కించవచ్చు. ఐనా ఎందువల్లనో అష్టకాల సుబ్రహ్మణ్యంగారు రచయితగా ప్రసిద్ధిచెందలేకపోయారు.

సుబ్రహ్మణ్యంగారు 1930లో రాసిన "ఇందిరాదేవి" నవలను మద్రాసుకు చెందిన గణేశ్ అండ్ కో ప్రచురించింది

## మాటకచేరి

దీన్ని సుబ్రహ్మణ్యంగారు 'రాజకీయ నవల' (A Romance of Modern Political Scene) గా పేర్కొంటూ, "The object of this story is (Sic) political. It's author's endeavour has been, so far as relates to matter pictured therein, to uncover and.... present the average Indian mind, whose inscrutability is the subject of standing remark...." అన్నారు.

విచిత్రమేమిటంటే, ఈనవల 1930లో రాసిందైనా, కథావస్తువుమాత్రం 1951 నాటిదంటాడు రచయిత. "Reader, I am introducing you to happenings in the autumn of the year 1951" అంటూ నవల ప్రారంభిస్తాడు, ఐతే మరొక యిరవై యేళ్ళనాటికి దేశంలో ఎటువంటి మార్పులు రాగలవో అయన ఊహించుకోలేకపోయాడు: తన 1930 నాటి సామాజిక రాజకీయ పరిస్థితుల్నే నవలలో ప్రతిబింబించాడు. ముఖ్యంగా ఆనాటి బ్రాహ్మణ వ్యతిరేకత రచయితను బాగా కలవరపరచినట్టుంది. బ్రాహ్మణులకాన్నే నామరూపాల్లేకుండా చేసెయ్యడానికి బ్రాహ్మణేతర కులాలవారు ప్రయత్నిస్తున్నారని అయన ఆవేదన.

ఐతే ఈ విషయాన్ని చెప్పడానికి ముందు ఆయన బాలాకథనడిపాడు రావు బహదూర్ మోరోపంత్ సదాశివపండిట్ అనే సద్బ్రాహ్మణుడి కుమారుడికి, మిస్ డెయిసీపిట్ అనే ఆంగ్లవనితకు శాస్త్రోక్తంగా పెళ్లి జరిపిస్తాడు. డెయిసీ సోదరుడు ఆర్థర్‌పిట్, సదాశివపండిట్ కుమార్తె ఇందిరాదేవి మధ్య ప్రేమాయణం నడిపిస్తాడు. అంతలోనే ఆర్థర్‌ను ప్రేమించిన మరొక ఆంగ్లయువతి అగ్నెస్ వాట్‌ఫీల్డును రంగంమీదికి తీసుకొస్తాడు. ఇది చాలవన్నట్టు కమాలుద్దీన్ అనే విలన్‌ను సృష్టిస్తాడు: ఆవిలన్ చేత దొంగసన్యాసి వేషం వేయిస్తాడు దొంగసన్యాసి నెల్లూరుకొచ్చి, ముసాఫిర్ ఖానాలో విడిదిచేయడం, ఆయన్ను, సదాశివ పండిట్ యింటికి తీసుకొచ్చి 'యతి

—కొరవ 11 వ పేజీలో

# మిషనరీల విద్యాసంస్థలను జూనియర్ కాలేజీలు చేయాలి!

ఇంటర్మీడియెట్ సీట్లకోసం విద్యార్థులు పడుతున్నపాట్లు చూస్తుంటే, ఎన్ని జూనియర్ కాలేజిలైతే ఈ కొరత తీర్తుందా అనిపిస్తూంది. ఈ సంవత్సరం జిల్లాలో 10 తరగతి పరీక్షకు 9957 మంది కూర్చోగా, వారిలో 6759 మంది పాసయ్యారట. వీరుగాక సెప్టెంబరు వీరులు మరొక ఐదారువందలమందైనావుంటారు. మొత్తమ్మీద ఈ సంవత్సరం ఉరామరిగ్గా ఏడువేలమందికి ఇంటర్మీడియెట్‌లో సీట్లు కావల్సివుంటుంది.

ఐతే వున్నవేమో పదిహేను జూనియర్ కాలేజిలు, తొమ్మిది డిగ్రీకాలేజీలేనాయె! అందులోనూ కుల్లూరు. వింజమూరవంటి మారుమూల ప్రాంతాలలో సీట్లకు అంత రద్దీ వుండకపోవచ్చు నెల్లూరు, కావలి, గూడూరు వంటి కేంద్రాలమీదనే వత్తిడి ఎక్కువ. మరి వి. ఆర్. కాలేజిలో అయితే అది రద్దీకాదు. ప్రతిసంవత్సరం ఎంతలేదన్నా మూడువేల అప్లికేషన్లకు తక్కువరావు ఒక్కొక్క సెక్షన్‌కు 150 మందిని తొక్కినా, ఇంకా 'సీట్లు' మిగిలిపోతూంటాయి. పాపం!

నెల్లూరు టౌన్‌కు కనీసం మరొక జూనియర్‌కాలేజి అయినా కావల్సిన అవసరాన్ని ఘనతవహించిన విద్యాశాఖవారు ఎందుకు గుర్తించలేకున్నారో అర్థంకాదు.

ప్రభుత్వంసరే, గుర్తించలేక పోయిందనుకోండి; మరి దాతలేమైపోయారు? జూనియర్ కాలేజి స్థాపనకు సర్కారువారి పాట 50 వేలతో ప్రారంభమై, ఇప్పుడు లక్షకు చేరుకున్నట్టుంది. లక్ష చెల్లించడం పెద్దపనికాదుగానీ, ప్రభుత్వంనుంచి అనుమతి లభించడమే కష్టసాధ్యం. నెల్లూరు వంటి కేంద్రాలలోని కాలేజీల్లో విద్యార్థుల రద్దీ వగైరా వివరాలతో నచ్చచెప్తే, చెప్పదగినవారు చెప్తే, జరుగుతుంది.

అదటుంచి, ఇప్పుడు ప్రసిద్ధంగావున్న హైస్కూళ్లే జూనియర్ కాలేజిలు కావడానికి ఎందుకు ప్రయత్నించగూడదు?

## మన జూనియర్ కాలేజీలు

సి, ఎ. ఎం. హైస్కూలుంది; నూరేళ్లపైబడిన పాతకాలం. గొర్రెతోక బెత్తెడే అన్నట్టుంది. బ్రహ్మాండమైన భవనవసతి వుంది; ఆటస్థలముంది; లాబొరెటరీ వగైరాసౌకర్యాలున్నాయి మరి జూనియర్ కాలేజి కావడానికి ఎందుకు ప్రయత్నించకూడదు? అట్లాగే ఎ. బి. ఎం. హైస్కూలుంది. దానికి అర్థతలలోగాని, వసతుల లోగానీ ఏ కొరతాలేదు. అదెందుకు జూనియర్ కాలేజి కాకూడదు? సెయింట్ జోసప్స్ హైస్కూలు ఆ మధ్య జూనియర్ కాలేజి కాబోతున్నదని, ఆర్. ఎల్ రెడ్డిగారు లక్షకాదో యిస్తారనీ అన్నారు. తర్వాత హైస్కూలువాళ్లే వెనక్కుతగ్గినట్లున్నారు. సెయింట్‌పీటర్సుకూడా జూనియర్ కాలేజి కావడానికి ఏమితీసిపోని సంస్థ.

ముఖ్యంగా మిషనరీల ఆధ్వర్యంలో వున్న విద్యాసంస్థలు జూనియర్ కాలేజిలు కావడానికి ఎందుకు వెనకాడుతున్నాయో అర్థంకావడంలేదు. తమ వ్యవహారాల్లో తమ సంస్థానిర్వహణలో ప్రభుత్వం జోక్యంకల్పించుకోవడం, ప్రభుత్వానికి తాము లెక్కపక్కలు వగైరాల్లో సంజాయిషీ యివ్వడం యిష్టంలేకనా? ప్రభుత్వం నుంచి గ్రాంట్ తీసుకుంటే, వాళ్ళకు లెక్కలు చూపాలి, ఆడిట్ వగైరాలు చేయించాలి: కాబట్టి మాకు గ్రాంటుగింటు వద్దుఅని లోగడొకసారి సెయింట్ జోసప్స్ హైస్కూలువారు అన్నారట. ఆకారణం గానైనా యిప్పుడు జూనియర్ కాలేజిలంటే వీరు విముఖంగా ఉందీ?

○ ○ ○

సరే: అదటుంచండి. ఇప్పటికజిల్లాలోని జూనియర్‌కాలేజిల స్థితిగతులలోకి ఒకసారి తొంగిచూద్దాం. రెండువారాల క్రితం రాపూరు జూ.కా. నుగూర్చి చెప్పుకున్నాం. ఇప్పుడు కె. ఎ. సి. వి గూర్చి ముచ్చటించుకొందాం.

1970 లో ఆర్. ఎస్. ఆర్. ఎం. హైస్కూలుప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎగ. నారాయణమూర్తి పట్టుదలతో ఏర్పడిన కాలేజి ఇది. కొలుత ఆర్. ఎల్. రెడ్డిగారి చేత విరాళం యిప్పించి, ఆ హైస్కూలునే జూనియర్ కాలేజి చెయ్యాలని ఆయన

—కొరవ 8 వ పేజీలో




